# నెల్లూరు గుసగుసలు

విమర్శకుడు

## కోటలో బ్యాంక్ డైరెక్టర్ల సమావేశం!

తనకు పెట్టనికోటగా, పగలుంతు దుర్భేద్యమైన కోటగా వుంటుందనుకున్నాడో ఏమో కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డైరెక్టర్ల సమావేశం 10 తేది కోటలో పేలాడట. డైరెక్టర్ల సమావేశం నెల్లూరులో వేసివుండాలి; లేదా డైరెక్టర్లకు విహార యాత్రగాకూడా వుపయోగపడాలనుకుంటే మైపాడులోనో, కోవలర్ బంగళాలోనో, లేక అటువంటి ప్రదేశం మరొక చోటనో వేసివుండాలి. అదీ కాకుంటే ప్రశాంతంగా వుండే ప్రెసిడెంటు ఇంట్లో వేసుకొని వుండాలి. ఎక్కడాకాకుండా నల్లపరెడ్డివారి కోటలో వేయడముంటే సదుద్దేశ్యంతో చేసిన పని అనుకోలేము.

10 తేది మీటింగు అజెండా ఏమిటో తెలియదు. కాని ప్రభుత్వంచేత అన్యాయంగా అనర్హుడుగా ప్రకటింపబడిన శ్రీ పి. దశరథరామయ్య స్థానానికి 'బి' గ్రూపునుండి మరొకర్ని డైరెక్టరుగా ఆ సమావేశంలో ఎన్నుకోవచ్చునని వదంతి. దశరథరామయ్యపోతే ఇప్పుడున్న 20 మంది డైరెక్టర్లలో 11 మంది ప్రెసిడెంటు వర్గానికి, 9 మంది అసంవారికి వున్నారని ఒకరిలెక్క. ఈ బలాబలాలు 10 తేది సమావేశం వరకు అట్లనేవుండి, దశరథరామయ్య స్థానానికి ఎన్నిక జరిగితే ప్రెసిడెంటు అభ్యర్థి వచ్చి తీరుతాడు. వినబడుతున్న పుకార్లనుబట్టి ఆనాటికి బలాబలాలు తారుమారవుతాయేమోననే అనుమానం కలుగుతున్నది.

'బి' గ్రూపులోని ముగ్గురు డైరెక్టర్లలో ఇద్దరి టరమ్ అయిపోయింది; దాన్ని పొడిగించకుంటే వారు తమ డైరెక్టరుపదవులను కోల్పోతారు. బ్యాంకును ఏ విధంగానైనా శ్రీనివాసులురెడ్డి ప్రభావంనుండి బయట వేయుటకు ఏ పని చేయడానికైనా సిద్ధంగా వున్న ప్రభుత్వం అక్కడేటరమ్ పొడిగిస్తుందని అనుకోలేము. వారినిడైరెక్టర్లుగా అనర్హులుగాచేసినా ఆశ్చర్యపట్టలేము. అదేవిధంగా 'బి' గ్రూపులో మరో డైరెక్టరుకూడా ఎసరు పెడుతున్నారని వినికిడి. ఏవిధంగా చేస్తారో చెప్పలేము. ఈ ముగ్గురుకాక 'ఏ' గ్రూపులోకూడా ఒకరు అవతలివారి వైపు దూకడానికి సిద్ధంగావున్నారంటారు; ఎంత వరకు నిజమో చెప్పలేము.

ఈ పరిస్థితులలో డైరెక్టర్ల సమావేశం కోటలో వేయబడింపంటే ఎందుకోసమో వూహించుకోవచ్చు. స్థానబలిమితో ప్రత్యర్థుల ప్రయత్నాలు విఫలం చేయడానికేనని ఎవరైనా ఆరోపిస్తే కాదనడానికివీలులేదు. ఏమైనా చంద్రమోహన్‌రెడ్డి పదవికి గండం ఏర్పడినట్లుంది. ఆ గండం 10 తేదీ తప్పిపోయినా మరో సమావేశంలోనైనా అని వారంటారు.

ఇప్పుడు అందరికంటే ఎమ్. సి. కి ఒక్కువచ్చిపడింది. చంద్రమోహన్‌రెడ్డికి వ్యతిరేకంగావున్న డైరెక్టర్లు తెలుగుదేశం వారు; అందులో ఎమ్.సి. వర్గీయులుకూడా వున్నారు. బలాబలాల పరీక్షవస్తే చంద్రశేఖరరెడ్డి పార్టీకి కట్టుబడివుంటాడా; పదవీ గండం నుండి మేనల్లుణ్ణి కాపాడుతాడా? ఎమ్. సి. ని సంకటంలో, సందిగ్ధంలో పెట్టే విషమ పరిస్థితి ఇది!

### ఫాతిమా కేసులో సెక్సాలజిస్టు రాక?

బషీర్ హత్యానేరంలో ఫాతిమాబేగం తరఫున సాక్ష్యం చెప్పడానికి మద్రాసు నుంచి ఒక సెక్సాలజిస్టు రప్పింపబడుతున్నాడని విశ్వసనీయంగా తెలుస్తూంది. బషీర్ సెక్స్‌పరంగా అసమర్థుడైనాడని, అందువల్ల ఫాతిమా మరొకరితో సంబంధం పెట్టుకోవలసిన అగత్యం ఏర్పడిందని చెప్తూ, అందుకు రుజువుగా బషీర్‌కు వైద్య పరీక్ష జరిపిన ఒక ప్రసిద్ధ మద్రాసు సెక్సాలజిస్టును సాక్ష్యంగా ప్రవేశపెట్టబోతున్నారని వినికిడి.

### అనుకున్న దొకటి-అయిందింకొకటి!

సమయాసమయాన్ని, న్యాయాన్యాయాన్ని, ప్రజాభిప్రాయాన్నికూడా తృణీకరించి, కేవలం వేమారెడ్డి రామచంద్రారెడ్డి మీద వున్న గుడ్డి ద్వేషంతో; ఎప్పుడూ ఏవిధంగానూ సంబంధంలేని, అందుబాటుగాని దప్పు చేడుకు అవతలవున్న ఐదు గ్రామాలను, వీటికి ఇవతలవున్న ముత్తుకూరుమండలంలో కలుపుతూ అప్పటి రెవిన్యూమంత్రిగా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేయించిన నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఆ ఐదు గ్రామాలను ఆ మండలం నుండి తొలగించవలసిందిగా జస్టిస్ శ్రీమతి అమరేశ్వరిగారు తీర్పుచెప్పారు. ఆ ఐదు గ్రామాలను ఏ మండలంలో చేర్చవలసింది న్యాయమూర్తి ప్రభుత్వ నిర్ణయానికి వదిలారు.

ఆ ఐదు గ్రామాలు ఇవి:- తమ్మినపట్నం, లింగవరం, వరగలి, మోమిడి, మన్నెగుంట.

ఈ గ్రామాలు పూర్వం గూడూరు సమితిలో వుండేవి. మండల వ్యవస్థ వచ్చిన తర్వాత అవి సహజంగా చిల్లకూరు మండలంలో చేరివుండాలి. కాని చిల్లకూరు మండలంలో చేరితే తాము బలహీనమవుతామని, ముత్తుకూరులో చేరితే వాటి ప్రభావం ఏమీ వుండబోదని, ఆ విధంగా వేమారెడ్డి రామచంద్రారెడ్డిగారి పలుకుబడిని నీరుగార్చి, అయన్ను బలహీన పర్చాలనే దురుద్దేశ్యంతో శ్రీనివాసులురెడ్డి ఈ అక్రమాని కొడిగట్టాడు. కాని శ్రీనివాసులురెడ్డి అనుకున్నట్లు జరగలేదు; ముత్తుకూరు మండలం కాంగ్రెస్‌కే, అంటే వేమారెడ్డి అభ్యర్థికే వచ్చింది. చిల్లకూరు మండలం అధ్యక్షత తెలుగుదేశానికి పోయినా, మెజారిటీ సభ్యులు కాంగ్రెస్‌వారే, ఉపాధ్యక్షుడూ కాంగ్రెస్‌వాడే. ఈ విధంగా శ్రీనివాసులురెడ్డి దుర్వ్యూహం బెడిసికొట్టింది.

ముత్తుకూరు తమకు ఏవిధంగానూ అందుబాటుకాదని, ఆ ఐదుగ్రామాలవారు ముత్తుకూరుకు రావాలంటే గూడూరు

—కొరవ 7 వ పేజీలో



## డాక్టర్ ఈశ్వరరెడ్డికి పరిశోధనా స్కాలర్‌షిప్పు

కావలి జీడిమామిడి పరిశోధనాస్థానంలో సహాయ ఉద్యానవన నిపుణుడుగా వున్న డాక్టర్ ఎస్. ఈశ్వరరెడ్డికి ఒక పరిశోధనా పథకానికిగా భారత ప్రభుత్వం రూ 84, 480 లు స్కాలర్‌షిప్పు మంజూరుచేసింది.

జీడిమామిడి ఆకులను విశ్లేషించి వివిధ పోషకపదార్థాల స్థాయిని నిర్ణయించడం; వర్షాధారపు జీడిమామిడి ఆకులమీద పొటాష్ స్ప్రేచేయడం వగైరావిషయాల్లో డాక్టర్ ఈశ్వరరెడ్డి రెండేళ్ళపాటు పరిశోధన జరుపుతారు.

అరుదైన ఈ అవకాశాన్ని పొందిన యువకుడు ఈశ్వరరెడ్డికి మాఅభినందనలు.


## ఇండ్ల ప్లాట్లు అమ్మబడును

నెల్లూరు క్లబ్ లే-అవుట్ టి.బి. హాస్పిటల్ ఉత్తరంవైపు ప్లాటు నం. 5, 6 ఒక్కొక్కటి 66¾ అంకణములు, విడివిడిగా లేక మొత్తముగా అమ్మబడును. కామాక్షి సినిమాహాలుకు దగ్గరలో ఉన్నవి. వివరములకు :

ఫోన్ నం. 3515 నెల్లూరు.



## అవంతి స్కూటర్లు మొపెడ్స్ వాడకందార్లకు శుభవార్త




**AVANTI GARELLI Mopeds**

**Helping People Move Freely.**

కంపెనీ ఇంజనీర్ మరియు టెక్నీషియన్స్‌చే
మీ వాహనములకు

### ఫ్రీ చెకప్

6-10-88 తేది నుండి 9-10-88 వరకు

స్థలము :

### షా & బ్రదర్స్

అవంతి డీలర్
నం. 1 ఆచారివీధి, నెల్లూరు.

ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకొనండి.

## అవంతి స్పేర్ పార్ట్స్ మా వద్ద లభించును

# నెల్లూరు ముచ్చట్లు

(గత పేజీ తరువాయి)

పేరుగా యాత్రికుల అవస్థలు ఒక ప్రమాణాంలేని వ్యవసాయ ప్రయాణాలకు తోడు గావించిపుట్టుకుంది ఆ గ్రామస్తుల అవస్థం వరం తెలిసినప్పుడు, తప్పనిసరిగా రాకపోతే ఇబ్బందనుకుంటారని చెప్పారు శ్రీనివాసులురెడ్డి. అంతలోనైన ఆ ఏటికి వారధి నిర్మించడం సాధ్యమా కాదు, ఐదు గ్రామాలకోసం అంతఖర్చు ప్రభుత్వం భరించలేదు. ఏ పైతే నేమి చివరకు న్యాయమే గెలిచింది. సహజంగా కోర్టు తీర్పు తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకమైనది కాదా లేదు; కాని ఈ విషయంలో మాత్రం వ్యక్తిగత ఆర్జితాస్వేషణతో చేసిన శ్రీనివాసులురెడ్డిగారికి దెబ్బ పెట్టి అవుతుంది!

ఈ ఐదు గ్రామాలను ముత్తుకూరుమండలంలో చేర్చకూడదని వాదనలో తెలుగుదేశం ఎం. ఎల్. ఏ. శ్రీ ఈదూరు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్‌నాయకుడు వేమారెడ్డి రామచంద్రారెడ్డిఏకీభవించారు. కాని ఆ ఏకీభావనలో ఉద్దేశ్యాలుమాత్రం భిన్నం. తనకు సంబంధంలేని, తాను ప్రవేశించడానికి వీలులేని ఆ ఐదు గ్రామాలు ముత్తుకూరులో చేరకుండే మండలం తనదవుతుంద రామకృష్ణారెడ్డి అభిప్రాయం; ముత్తుకూరు తనకు అందుబాటు కాదు కాబట్టిఅందులో తమ గ్రామాలు చేర్చడానికి రామచంద్రారెడ్డి విముఖం. కోర్టుతీర్పుతో ఇరువురి అభీష్టమూ నెరవేరింది!

కాని ఆ ఐదు గ్రామాలు ముత్తుకూరు మండలంనుంచి తొలగించినదానివల్ల మండ లాధ్యక్షుడు మారడనిఅంటున్నారు. అంటే కాంగ్రెస్‌వారైన శ్రీ వేమారెడ్డివెంకటకృష్ణారెడ్డి కొనసాగుతాడన్నమాట! రామకృష్ణారెడ్డికి ఇంత ప్రతిపక్షికి అకాలభంగమే మిగులుతుంది; అను కున్నదొకటైతే, అయింది మరొకటి!

ఈ ఐదు గ్రామాలను చిల్లకూరు మండలంలో చేర్చడం న్యాయం; వారికి నేరుగా రోడ్డుమార్గం వున్నది చిల్లకూరుకే. ప్రభుత్వం మరొక తప్పు చేయబోదని ఆశిస్తాము.

## నెల్లూరు కరాటేవీరుడికి లండన్‌లో శిక్షణ

నెల్లూరు యువకులలో నిశ్శబ్దంగా కరాటే యుద్ధక్రీడపట్ల ఆసక్తిని, అభిరుచిని పెంపొందింపజేస్తున్న యువకుడు



శ్రీ వీరభద్ర దేవానంద్ ఇటీవలం లండన్ వెళ్ళివచ్చారు. ఇన్‌ఫర్‌మేషన్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ట్రైనింగ్ అసోసియేషన్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు 'జు-జిట్సు' అనే కరాటే క్రీడావిభాగంలో 45 రోజుల శిక్షణ ఇచ్చింది. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా 10 మంది ప్రతిభావంతులను ఎంపికచేస్తే, అందులో భారత దేశం నుంచి ఎంపికైన ఏకైక ప్రతినిధి శ్రీ దేవానంద్. ఈ పదిమందిలోనూ శిక్షణ తర్వాత దేవానంద్‌ను ఉత్తముడిగా ఎంపికచేసి 'సోమరాయ్ ప్రోగ్రెస్' ను ఇచ్చి సత్కరించారట.

## ఆంజనేయుని గుడిలో ప్రేమికుల ఆత్మహత్య

రాయాజీపేటలోని ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో నరేష్ (26) అరుణ (18) అనే యువ ప్రేమికులు ఎండ్రిన్‌త్రాగి ఆత్మహత్య చేసుకున్నారట. నరేష్ సంద్యాల వాస్తవ్యుడట. ఇక్కడ ఎం. జి. బ్రదర్స్‌లో మెకానిక్‌గా పనిచేస్తున్నాడట. ఆంజనేయస్వామి ఆలయంలోనేవున్న రామాలయం పూజారి దగ్గర మంత్రాలు నేర్చుకుంటుండేవాడట. ఆ పూజారి కుమార్తె-అరుణ. ఇద్దరికీ పరిచయం ఏర్పడి, అది ప్రేమగామారి పూజారి అనుమతితో నెలక్రితం పెళ్ళికూడా చేసుకున్నారట.

అయితే ఈ పెళ్ళి నరేష్ తల్లిదండ్రులకు ఇష్టంలేదట. తత్సంబంధమైన విరక్తి ఏమికలిగిందో తెలియదుకాని, 30 తేది రాత్రి ఇద్దరూ సెకండ్‌షో సినిమాచూసి, ఇంటికి తిరిగివచ్చి ఇంటగా విషంత్రాగి ఇంటగానే ప్రాణాలు వదిలారట. మధ్యలో పూజారి మేలుకొని, ఇద్దర్నీ రామచంద్రారెడ్డి ఆస్పత్రికి తరలించాడటకాని, ఫలితం లేకపోయింది; పాపం!

## మరణాలు

నెల్లూరు ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు అకౌంటెంటు శ్రీ కోలగట్ల పెంచలయ్య ఎం. కాం. (45) 27 తేది గుండెపోటుతో హఠాత్తుగా మరణించాడు. ఆయన సతీమణి రాజేశ్వరి బి. ఏ. కూడా రెవిన్యూ ఆఫీసులోనే పనిచేస్తున్నది. పిల్లలులేరు.

* * *

నెల్లూరు టౌన్-1 పంచాయతీ అధ్యక్షుడుగా మూడు దశాబ్దాలపాటు వుండి, పార్లమెంటుకు కూడా పోటీచేసిన ఆకుతోట హరిజనదాసదాసి శ్రీ తోటకూరు వెంకట్రామయ్య దివంగతులైనారు; దగ్గరైనా ఆయన మరణవార్త మాకు ఆలస్యంగా తెలిసింది.

వెంకట్రామయ్య అజానుబాహుడు;కోడు గలిగిన వాడు; అనంతాది భక్తుడు. నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ లక్ష్మయ్య ఆయన కుమారుడే.

* * *

వి. ఆర్. కాలేజి తెలుగు లెక్చరర్ శ్రీ సురభి నరసింహం పెద్దకుమారుడు మల్లికార్జున లక్ష్మీప్రసాద్ (26) 17 తేది నెల్లూరులో మరణించాడు. చాలాకాలం నుంచి అనారోగ్యంతో వుండిన ఈ యువకుడు మంచి చిత్రకారుడు; కార్టూన్లుకూడా వేసేవాడు.

పై కుటుంబాలవారికి మా సానుభూతి.

## నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు (8 తేది)

21.40 టి. ఎం. సి. (291 అ.)

క్రిందికి విడుదలచేయబడుతున్న నీరు 27,600 క్యూసెక్కులు.

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 20.2 అ. |
| సర్వేపల్లి రిజర్వాయరు | 8.4 అ. |
| నెల్లూరు చెరువు | 14.8 అ. |

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు | పుట్టి | 2800.00 |
| బి. ఆర్. 20 | | 2100.00 |
| 2608 (సున్నాలు) | | 1800.00 |

★


మా స్నేహితుడు

డా॥ వై. ఎవ్. రెడ్డి ENT Surgeon

బృందావనం-నెల్లూరు.

క్లినిక్ ప్రారంభించి సంవత్సరం నిండిన సందర్భంలో మా

శుభాకాంక్షలు

ప్రొ. డా. కె. కె. రామలింగం FRCS (ENT)

మద్రాసు మెడికల్‌కాలేజి

డా. పి. ఎస్. రెడ్డి, అపోలో హాస్పిటల్స్.

డా. జి. రామచంద్రారెడ్డి

సింధూర నర్సింగ్ హోమ్

డా. వై. రాజారామిరెడ్డి

వై. హరిప్రసాద్ రెడ్డి

వైస్‌ప్రెసిడెంట్ - ఆల్లూరు మండలం

నెల్లూరు ప్రభుత్వోద్యోగులకు 'మన్‌జోగ్' వారి కానుక

మా సంస్థ మొట్టమొదటగా నెల్లూరులో, పాలిటెక్నిక్ ఎదురుగా 'శ్రీ రాఘవేంద్ర నగర్' 'బి.ఆర్. రియల్ ఎస్టేట్' వారిచే లే-అవుట్ చేయబడి డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్-హైదరాబాదు వారి అనుమతి పొంది గృహనిర్మాణమునకు సిద్ధముగా వున్నందున-ప్రభుత్వోద్యోగులకు దీర్ఘకాలిక ఋణప్రాతిపదికపై తక్కువ వడ్డీతో ఇల్లు కట్టిచ్చెదము.

పై లే-అవుట్‌లో ప్లాట్లు బుకింగ్ ప్రారంభమయినది. కావలసినవారు వెంటనే సంప్రదించండి.

గృహనిర్మాణ వివరములు : మీరు ప్లాటు సొమ్ము పూర్తిగా బి.ఆర్. రియల్ ఎస్టేట్‌వారికి చెల్లించి, వెంటనే రిజిస్టరు చేయించుకొని మా వద్దకు డాక్యుమెంట్లతో వచ్చినవెంటనే మీకు, మేము 100% ఋణసౌకర్యముతో 14% లేక 14.5% వడ్డీతో 10 సం॥ లేక 20 సం॥ సులభ నెలసరివాయిదా పద్ధతిపై మీకు మీరుకోరిన రీతిలో ఇల్లు కట్టివ్వబడును.

గృహనిర్మాణమునకు తీసుకొన్న లోను మీకు ఇల్లు స్వాధీనము చేసినతర్వాత సంవత్సరము నుండి మీ నెలజీతంలో మా నెలసరి వాయిదా మొత్తమును రికవరీ చేయబడును.

పై ప్లాట్లలో F.C.I, I.T.I, పాలిటెక్నిక్, N.T.S, షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వోద్యోగులకు ప్రిఫరెన్సు ఇవ్వబడును. వీరిలో కొంతమందికి ప్లాటు కొనుగోలుకుకూడా కొంత మొత్తమును ఋణ సౌకర్యము చేయబడును. అందుకై అవసరమైనవారు నేరుగావచ్చి సంప్రదించవలెను.

— వివరములకు నెల్లూరులో —

అడ్వైజర్ : మన్‌జోగ్ కార్పొరేషన్

H. O. Lalbagh Road, BANGALORE

ఇందిరాభవన్‌రోడ్-బ్యాంక్ ఆఫ్ బరోడా మిద్దెపైన-నెల్లూరునందు విచారించండి.



'ప్రేమికుల వేట' లో స్వప్నప్రియ.

# కోదండరామిరెడ్డి నిర్మాతగా మారుతున్నాడు!

వచ్చేఏడు టి. సుబ్బరామిరెడ్డి నిర్మించే చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు. దర్శక నిర్మాతలిద్దరూ నెల్లూరీయులవడం ఓ విశేషం. ఈ చిత్రంలో కమలహాసన్ హీరో. ఇతని సరసన ముగ్గురు నాయికలు ఉంటారు.

వచ్చేసంవత్సరం కోదండరామిరెడ్డి చిత్ర నిర్మాతకూడాఅవుతారు. ఈయన చిత్రంలో చిరంజీవి హీరో. ఈయన దర్శకత్వంలో నవంబర్ నుంచి టి. త్రివిక్రమరావు నిర్మించే చిత్రంలోకూడా చిరంజీవి హీరో. 1989 జనవరినుంచి యువచిత్ర కె. మురారి నిర్మించే చిత్రంలో బాలకృష్ణ హీరో. జనవరి నుంచి అన్నపూర్ణా స్టూడియోస్ చిత్రం కూడా మొదలవుతుంది. ఇందులో అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున ఇద్దరూ ఉంటారు.

వృత్తిపట్ల ఏకాగ్రతతో కృషి చేస్తుంటాడుగనుకే కోదండరామిరెడ్డి సమర్థుడైన కమర్షియల్ డైరెక్టర్ అని వాసికెక్కాడు. దర్శకుని కథతో మంచి పునాది వేసుకుని, శక్తివంచనలేకుండా కృషి చేస్తాడుగనుకే పెద్దపెద్ద చిత్ర నిర్మాతలందరూ కాల్‌షీట్ల కోసం క్యూలో నిలుచోనుంటారు. ఇంత ఎదిగినా కోదండరామిరెడ్డి నిగర్వి, నిరాడంబరుడు, నిండుకుండ.

## మద్రాసు సినిమా వార్తలు

### భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 10 వ చిత్రంలో ఎస్. వి. రంగారావు మనవడు

ఎస్. గోపాలరెడ్డి 10 వ చిత్రంలో బాలకృష్ణ హీరో. విజయశాంతి హీరోయిన్. సీత హీరో చెల్లెలు. ఈమె సరసన మహానటుడు ఎస్. వి. రంగారావు మనవడు, రవికిరణ్ పరిచయంగావింపబడుతున్నాడు ఇంకా గొల్లపూడి మారుతీరావు, శుభలేఖ సుధాకర్, వై. విజయతోపాటు రచయిత గణేష్‌పాత్రోకూడా నటిస్తున్నారు. అక్టోబర్ 15 వరకు మూడవ షెడ్యూల్ బెంగళూరులో జరుగుతుంది. దర్శకత్వం: కోడి రామకృష్ణ. ఈ చిత్రం సినిమాస్కోప్‌లో తయారవుతోంది.

### నాగార్జున ఆదర్శం

అక్కినేని నాగార్జునను బుక్‌చేసుకున్న ఏ నిర్మాత అయినా గుండెలమీద చేతులు వేసుకొని, ఎంతో సంతోషంగా వుంటాడు. ఏమాత్రం టెన్షన్ వుండదు. ఎక్కువ పిక్చర్లు అంగీకరించడు గనుక ఎప్పుడూ అందుబాటులో వుంటాడు. మంచి సంస్థ, కథనిక, సమర్థుడైన దర్శకుడువుండేనే చిత్రాన్ని అంగీకరిస్తాడు గనుక, ఇతని చిత్రాలకు గ్యారంటీ వుంటుంది. కోరితే స్క్రిప్ట్ విషయంలో తనకు తోచిన సలహా లిస్తాడు. తనకంటూ ఒక ప్రత్యేకమైన కారును పంపించక్కర్లేదంటాడు. అసిస్టెంట్ డైరెక్టర్లు, ఇతర చిన్న నటులు వున్న కారులో కూర్చోడానికి ఏమాత్రం అభ్యంతరం చెప్పడు. ఖరీదైన హోటల్స్ నుంచి ప్రత్యేకమైన తినుబండారాలు కావాలనడు. అందరికీ తెప్పించే కేరియర్ మీల్సే తనకూ ఇవ్వమంటాడు. తన సొంత ఖర్చులు తానే భరిస్తాడు. ప్రయాణాల బాధ్యత, తనుచేసే ట్రంక్‌కాల్స్ ఖర్చులు నిర్మాతలనెత్తిన రుద్దడు. తానే చెల్లిస్తానని

—తరువాయి 11 వ పేజీలో

# వినోదం, విషాదం చెరిసగం .... ఆడదే ఆధారం

**చిత్ర సమీక్ష**
**గిద్దలూరు గోపాలరావు**

వరకట్నం తీసుకురాలేదన్న నెపంతో రాచి రంపానపెట్టే రక్కసిలాంటి అత్త వున్నప్పుడు కోడలి జీవితం దుఃఖసాగరమవుతుంది. అలనాపాలనతో భర్తను ఆకట్టుకొని అహంకారంతో ప్రవర్తించే కోడలు వున్నప్పుడు అత్తమామల బ్రతుకు అధోగతి అవుతుంది. తప్పత్రాగి ఇల్లు ఒళ్ళుగుల్లచేసే భర్త వున్నప్పుడు ఆ ఇల్లాలి కాపురం కన్నీటికడలి అవుతుంది.

ఆడవారికి సంబంధించిన ఈ మూడు సమస్యలు ఈనాడు ప్రతిఇంటా వున్నవే. ఆడవారిపాలిటి పెనుభూతాలై వారిని కబళిస్తూ వున్నవే. ఈ సమస్యలతో లక్ష్మీ ప్రొడక్షన్స్ అధినేత ఎ. పూర్ణచంద్రరావు "విసు" దర్శకత్వంలో "ఆడదే ఆధారం" చిత్రం నిర్మించారు.

ఈ చిత్రానికి సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే విసు వ్రాశారు. పై చెప్పిన మూడు సమస్యలకు మూడు కుటుంబాలను ఎన్నుకున్నారు దర్శకుడు. ఈ మూడు కుటుంబాల్లోని సమస్యలను పరిష్కరించి ఒక కొలిక్కి తీసుకొచ్చేందుకు నాలుగో కుటుంబాన్ని ఏర్పరచుకొన్నారు.

వరకట్నం, త్రాగుడు, కోడలు అత్త మామల్ని నిర్లక్ష్యం చెయ్యటం ఇవి మామూలు పాతసమస్యలేఅయినా వాటిని చెప్పేతీరులో దర్శకుడు కొత్తపంథానుసరించారు. హింసింపబడుతున్న పాత్రల్లో చైతన్యం రేకెత్తించి తమవ్యక్తిత్వాన్ని నిలబెట్టుకునేటట్టుచేశారు. ఆ పాత్రలచేతనే హింసించే వ్యక్తుల్లోనూ సున్నితంగా మార్పు తీసుకొచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి ఆరేళ్ళవయసుగల పాత్ర నుంచి అరవైఏళ్ళ వయసుగల పాత్రల సహకారం పొందారు దర్శకుడు. కన్నీటి కడలిని మథించి, పన్నీటి నవ్వుల అమృతాన్ని సాధించి, చిత్రాన్ని వినోదాత్మకంగా మలిచారు. విషాదము, వినోదము సమపాళ్ళలో నిలిచింది.

మనిషి మనుగడను మట్టిగలిపించే దుష్ట స్వభావంగల ఆడపాత్రలు అలాగే మనిషి మనశ్శాంతికి సూత్రధారిగా నిలిచే సుగుణంగల ఆడపాత్రలు ఈ చిత్రంలో వున్నాయి. నరకాన్నిసృష్టించే దుష్ట ఆడపాత్రల ప్రవర్తన. వారిలో వచ్చినమార్పు, గయ్యాళి ఆడవారికంతా ఒక గుణపాఠం. స్వర్గం చవిచూపే సంపన్నులైనవారు స్త్రీజాతికంతా మార్గదర్శం. ఈ నగ్న సత్యం నిరూపణ చక్కగా జరిగింది.

ఇక సమస్యలతో నిండుకున్న మూడు కుటుంబాల విషయానికొస్తే, సుధ(ముచ్చర్ల అరుణ) కుటుంబం ఆమె భర్త, అత్త (డబ్బింగ్ జానకి) మామ(సాక్షి రంగారావు) లతో కూడుకొనివుంది. సుధ, 'మహిళ' అనే పత్రికలో రిపోర్టరుగా పనిచేస్తూ వుంటుంది. ఆడవారి సమస్యల పరిష్కారానికి సంబంధించి పత్రికలో ఘాటుగా వ్యాసాలువ్రాస్తుంది. సభల్లో దీర్ఘంగా వుపన్యసిస్తుంది. కాని ఇంట్లో అత్తమామలను నీచంగా చూస్తుంది. వారిచేత అడ్డమైనచాకిరి చేయిస్తుంది. భర్తను కీలుబొమ్మను చేసుకుంటుంది.

రెండవ కుటుంబం త్రాగుబోతులకు నిలయం. భార్య సంపాదించేదంతా భర్త త్రాగేస్తుంటాడు. తండ్రిబాటల్లో కొడుకూను, అత్తాకోడళ్ళ మంచితనం వారిని మరీ త్రాగుడులో ముంచేస్తుంది.

మూడవ కుటుంబం వరకట్నానికి సంబంధించింది. అడిగినంత వరకట్నం తీసుకురాలేదని కోడల్ని (సీత) అత్త నానా హింసలు పెడ్తూంటుంది. భర్త చూచీచూడనట్టు పోతుంటాడు.


ఇక మిగిలింది నాలుగవ కుటుంబం.

—తరువాయి 11 వ పేజీలో


Phone : 3372
కమ్మని రుచికి, సువాసనకు...
విజయ వక్కపొడి
కి సాటి మరొకటిలేదు ★
విజయ వక్కపొడి
ట్రంకురోడ్డు : : నెల్లూరు







# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దర్గామిట్ట :: నెల్లూరు-4 ఫోన్ : 4504

# నవరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానము

## 11-10-88 నుండి 20-10-88 వరకు

శ్లో॥ అంబా శాశ్వత ఆగమాది వినుతా ఆర్యా మహాదేవతా,
యా బ్రహ్మాది పిపీలికాంత జననీ యావై జగన్మోహినీ,
యా పంచ ప్రణవాది రేఫజననీ యాచిత్కళామాలినీ,
సాపాయాత్ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

ఆర్యా! సింహపురి పట్టణములో వేంచేసియుండు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు నవరాత్రి బ్రహ్మోత్సవములు శ్రీ విభవనామ సం॥ ఆశ్వయుజ శుద్ధ ప్రతిపత్ తేది **11-10-88** మంగళవారం మొదలు తేది **20-10-88** గురువారం వరకు జరుగును. ప్రతిదినము ఉదయం 8గం॥ నుండి 12గం॥ వరకు విశేష నవావరణ అష్టోత్తర సహస్రనామ పూజలు జరుగును. కావున భక్తులు ఉభయకర్తలెల్లరు పాల్గొని కార్యక్రమములను జయప్రదం చేసి శ్రీ రాజరాజేశ్వరీ దేవివారి కరుణాకటాక్షములకు పాత్రులగుదురని ప్రార్థించుచున్నాము.

### — ఉత్సవ కార్యక్రమములు —

| తేది | వారము | తిథి | అలంకారము | ఉభయకర్తలు |
|---|---|---|---|---|
| 11-10-88 | మంగళవారం | పాడ్యమి | ఉ॥ 8-30 మొదలు 9 గంటల లోగా కలశ స్థాపన రాత్రి చండి అలంకారం | శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు పోస్టల్ కాలనీ, నెల్లూరు-4 |
| 12-10-88 | బుధవారం | విదియ | భవానీ అలంకారము | శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, సుధాకరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి. |
| 13-10-88 | గురువారం | తదియ | గాయత్రి అలంకారము | శ్రీ అనపల్లి అశోక్ కుమార్‌రెడ్డి, కోవూరు. |
| 14-10-88 | శుక్రవారం | చతుర్థి | అన్నపూర్ణ అలంకారము | శ్రీ మలిదేవిరెడ్డి శైలజమ్మ, మద్రాసు. |
| 15-10-88 | శనివారం | పంచమి | గజలక్ష్మి అలంకారము | శ్రీ యం. గోపాలనాయర్, అంబుజామోటార్ వర్క్స్, నెల్లూరు. |
| 16-10-88 | ఆదివారం | షష్ఠి | శాకంబరీదేవి అలంకారము | శ్రీ బెన్నారెడ్డి సతీష్ కుమార్‌రెడ్డి. |
| 17-10-88 | సోమవారం | సప్తమి | సరస్వతి అలంకారము | శ్రీ మధుసూధన్‌రెడ్డి, శ్రీమతి రజని, అమెరికావాస్తవ్యులు C/o వెంకన్న |
| 18-10-88 | మంగళవారం | అష్టమి | దుర్గా అలంకారము | శ్రీ గోపాలరెడ్డి, రామమూర్తినగరు, నెల్లూరు. |
| 19-10-88 | బుధవారం | నవమి | మహిషాసురమర్దని, సుహాసినిపూజ, పూర్ణాహుతి. | శ్రీమతి అనం అమ్మణమ్మ, ప్రొ॥ సుందర్ డీలక్స్, నెల్లూరు. |
| 20-10-88 | గురువారం | దశమి | శ్రీరాజరాజేశ్వరి అలంకారము, శమీపూజ, పారువేట రాత్రి 10గం॥కు గ్రామోత్సవము | శ్రీ ఆక్కా కోదండరామిరెడ్డి, 'పద్మాలయ', నెల్లూరు. |

### — ప్రత్యేక కార్యక్రమము —

| తేది వారము | సమయము | కార్యక్రమములు | ఆర్థిక సహాయం అందజేసినవారు |
|---|---|---|---|
| 11-10-88 మంగళవారం | రాత్రి 7 గం॥ నుండి | కుమారి ఆర్. విజయలక్ష్మి, కుమారి ఆర్. ఉగ్ర మద్రాసు వారిచే గాత్ర కచ్చేరి | శ్రీ ఆర్. వెంకటేశ్వరరావుగారు, పోస్టల్ కాలనీ నెల్లూరు |
| 12-10-88 బుధవారం | రాత్రి 7 గం॥ నుండి | నృత్యకోవిదులు కళాసమర్పణ నిర్వాహకులు శ్రీ నరసింహాచారి అండ్ వసంతలక్ష్మి అండ్ పార్టీ మద్రాసు వారిచే నృత్యనాటిక 'శివలీలలు'. | శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, శ్రీ సుధాకరరెడ్డి, శ్రీ శ్రీనివాసులురెడ్డి |
| 13-10-88 గురువారం | రాత్రి 7 గం॥ నుండి | పద్మశ్రీ కున్నక్కుడి వైద్యనాథన్ అండ్ పార్టీ మద్రాసు వారిచే ప్రసిద్ధ వయోలిన్ కచ్చేరి. | శ్రీ అనపల్లి అశోక్ కుమార్‌రెడ్డిగారు, కోవూరు. |
| 14-10-88 శుక్రవారం | రాత్రి 7 గం॥ నుండి | జైహింద్ నాట్యమండలి శ్రీ కోట సుబ్రహ్మణ్యంశాస్త్రి శిష్యబృందముచే భరతనాట్యం మరియు 'జానపద నృత్యం'. | దేవస్థానము. |
| 15-10-88 శనివారం | రాత్రి 7 గం॥ నుండి | శ్రీ వేములవాడ బ్రదర్స్, తెనాలి వారిచే 'బుర్రకథ'. | దేవస్థానము. |
| 16-10-88 ఆదివారం | రాత్రి 7 గం॥ నుండి | కిన్నెర, కోవూరువారిచే 'దక్షయజ్ఞం' నృత్యనాటిక. | శ్రీ బెన్నారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డిగారు, ఇంటిరేర్ మెడికల్ డిస్పోజబుల్స్ లిమిటెడ్., నెల్లూరు-4. |
| 17-10-88 సోమవారం | రాత్రి 7 గం॥ నుండి | శ్రీ సత్యసాయినాట్యమండలి నెల్లూరు వారిచే 'రుక్మిణి కళ్యాణము' నాటకం. | శ్రీ సన్నపురెడ్డి పెంచలరెడ్డిగారు, పోస్టల్‌కాలనీ, నెల్లూరు-4. |
| 18-10-88 మంగళవారము | రాత్రి 7 గం॥ నుండి | వీణాచక్రవర్తి డా॥ చిట్టిబాబు అండ్ పార్టీ మద్రాసు వారిచే 'వీణ' కచ్చేరి. | దేవస్థానము. |
| 19-10-88 బుధవారం | రాత్రి 7 గం॥ నుండి | పద్మశ్రీ డా॥ వేదాంతం సత్యనారాయణశర్మ, కూచిపూడి, వారిబృందం వారిచే 'విప్రనారాయణ' నృత్యనాటిక. | శ్రీ అనం గోపాలకృష్ణారెడ్డిగారు, హైదరాబాద్. |
| 20-10-88 గురువారం | రాత్రి 7 గం॥ నుండి | కుమారి పవిత్ర శ్రీనివాసన్ & పార్టీ మద్రాసు (ప్రసిద్ధ నృత్యకళాకారిణి కమల అండ్ రాధాశిష్యురాలు) వారిచే 'భరతనాట్యం'. | శ్రీ ఆక్కా కోదండరామిరెడ్డిగారు, 'పద్మాలయ', నెల్లూరు. |

**21-10-88 తేది శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు దేవస్థానము వారిచే అన్నదానం జరుపబడును.**

విద్యుత్ దీపాలంకరణ :- వాశిరెడ్డి వెంకటేశ్వరరావు అండ్ పార్టీ, కాపుపేట, నెల్లూరు
పుష్పాలంకరణ :- శ్రీ రాజరాజేశ్వరి ఫ్లవర్ స్టాల్ (అమ్మవారి దేవస్థానం ఎదురుగా) దర్గామిట్ట, నెల్లూరు-4.
మంగళ వాయిద్యములు :- దాచూరు రమణయ్య అండ్ పార్టీ, ఆచారిపేట, నెల్లూరు.
అలంకరణ సమర్పణ :- శ్రీయం. క్రిష్ణమాచార్య అండ్ సన్స్, దర్గామిట్ట, నెల్లూరు.

— భవదీయులు —

కోడూరు వెంకటరాఘవరెడ్డి, చేర్కూరు చాట్ల నరసింహారావు, పసుపులేటి మాధవయ్య, కాలారద్ నరేంద్రప్రసాద్,
మన్నె రాంబాబు, దేశిరెడ్డి రమణారెడ్డి, ఉగ్గుమూడి వసుంధరమ్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు.

విజ్ఞప్తి :- దేవాలయమునకు విచ్చేయు భక్తులు క్రమశిక్షణతో నడుచు కోవలయును. దేవాలయ ప్రాంగణమును ఎలాంటి అపవిత్రము చేయరాదు. కానుకలు చెల్లించువారు ఆఫీసులో చెల్లించి రశీదు పొందవలయును.

Editor, Published & Printed by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524001